MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 66 | ఆదివారం 17 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-







# ఇంధనం మంటలు.. రోడ్డెక్కిన వైసీపీ శ్రేణులు

## మోసకారి చంద్రబాబు.. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన

**(అంకుశం, అమరావతి, మే 18):**

పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ వైస్సార్‌సీపీ శ్రేణులు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా భగ్గుమన్నారు. అన్ని జిల్లాలు, మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గ్యాస్, నిత్యావసర

- మిగతా2లో







# వేటకు విరామం.. గంగపుత్రులకు సర్కారు సాయం

### ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు

### కావాలిలో రేపు 1.30 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, మే 18):**

వేట నిషేధ కాలంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా మత్స్యకారులను ఆదుకునేందుకు అమలు చేస్తోన్న 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రెండో ఏడాది ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయనుంది. నెల్లూరు జిల్లా కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో మంగళవారం నిర్వహించనున్న కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల - మిగతా2లో



### బుల్లెట్ స్పీడ్‌తో బుల్లెట్ మోటార్

# సైకిల్ ప్రాజెక్టు

### సీఎం చంద్రబాబుతో రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ ప్రతినిధుల భేటీ

### బుల్లెట్ వాహన మోడళ్లను పరిశీలించిన సీఎం చంద్రబాబు

# ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటాం!

### ఖరీఫ్‌కు వ్యవసాయ పూర్తి సన్నద్ధత

### రైతులకు ప్రత్యేక యూరియా కార్డుల విధానం

### వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**(అంకుశం, అమరావతి, మే 18):**

ఎల్‌నినో ప్రభావాన్ని ఎందుర్కొనేందుకు వ్యవసాయ శాఖ పూర్తి సన్నద్ధంగా ఉందని ఆ శాఖ మంత్రి కిజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్--2026 సీజన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. సోమవారం అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు,

- మిగతా2లో

# 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు డిసెంబర్ నాటికి పూర్తి -- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**(అంకుశం, అమరావతి, మే 18):**

ఈ ఏడాది డిసెంబర్ ఆఖరుకు 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు పూర్తి చేయనున్నట్లు పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి వెల్లడించారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టులు -- పిషింగ్ హార్బర్ల పురోగతిపై సోమవారం ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రీన్ ఫీల్డ్ పోర్టు అభివద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. - మిగతా2లో

### సీజన్ ఆలస్యం కాకుండా

# కాల్వలకు నీటి విడుదల

### 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి

### ఇరిగేషన్ క్యాలెండర్ లో మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యత

### గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యమైన లిఫ్ట్ స్కీంలు.. జలవనరుల శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, మే 18):**

సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు వెంటనే నీటిని విడుదల చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పోలవరం సహా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. దీంట్లో భాగంగా ఇరిగేషన్ క్యాలెండర్ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఇరిగేషన్ క్యాలెండర్ ప్రకారం ప్రాజెక్టుల నిర్మాణం, శంకుస్థాపనలు - మిగతా2లో

# నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం




నీట్ యూజీ 2026 పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని పార్లమెంటరీ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు చర్చల కోసం నీట్ ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ చేసింది. నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ, ఈనెల 21న కమిటీ ముందు విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. నీట్ పేపర్ లీక్, చీూా సంస్కరణలపై మే 21న విద్యా మంత్రిత్వ శాఖలోని ఉన్నత అధికారుల నుంచి అభిప్రాయాలను సేకరించనున్నట్లు రాజ్యసభ ఒక ప్రకటన విడుదల చేసింది. చీూా సంస్కరణలపై కె. రాధాకృష్ణన్ కమిటీ నివేదిక అమలును సమీక్షించడం, అలాగే నీట్ యూజీ పేపర్ లీక్ కేసు దర్యాప్తు పురోగతిని తెలుసుకోవడం ఈ సమావేశ అజెండాలో ఉన్నాయి. ఇంకా విద్యారంగంపై కృత్రిమ మేధస్సు ప్రభావం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే వ్యూహాలపై కూడా ఈ కమిటీ చర్చించనుంది. ఈ చర్చల కోసం ఆంత్రోపిక్ ఇండియా, ప్రథమ్, ఐఐటీ కాన్పూర్, ఇన్ఫోసిస్, ఐఐటీ మద్రాస్‌కు చెందిన ప్రతినిధులు ఉన్నారు. కాగా, ఈ కమిటీకి కాంగ్రెస్ నేత దిగ్విజయ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.

**ఇతర అంశాలపైనా చర్చించనున్న కమిటీ**

ఇదిలా ఉండగా, మరొక ప్రత్యేక సమావేశంలో అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ ఉపకులపతి, మైనారిటీ విద్యా సంస్థల జాతీయ కమిషన్ ఛైర్‌పర్సన్‌తోనూ కమిటీ చర్చలు జరపనుంది. రిజర్వేషన్ల అమలు, ఖాళీలు, జాతీయ విద్యా విధానం వంటి వివిధ అంశాలపై ఈ చర్చలు సాగనున్నాయి. ఈ కమిటీ తన 379వ నివేదికపైనా చర్చించనుంది. ఇందులో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖకు సంబంధించిన 365వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఉన్నాయి. అంతేకాకుండా, 'జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి' పనితీరు సమీక్ష, చీజూ 2020 కింద చేపట్టిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలపై రూపొందించిన 368వ నివేదికలోని సిఫార్సుల అమలుకు సంబంధించి తీసుకున్న చర్యలపై రూపొందించిన 380వ నివేదికను కూడా ఈ కమిటీ పరిశీలించనుంది.

**మరో నిందితుడు అరెస్టు**

మరోవైపు నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో మరొకరిని అరెస్టు చేశారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో రేణుకై కెమిస్ట్రీ క్లాసెస్ ఫౌండర్ శివరాజ్ రఘునాథ్‌ను సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. ప్రశ్నపత్రం లీకేజీ, దానిని ఇతరులకు చేరవేసిన ముఠాలో శివరాజ్ సభ్యుడని దర్యాప్తులో భాగంగా అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో జరిపిన సోదాల్లో భాగంగా అతడి ఫోన్‌లో లీక్ అయిన ప్రశ్నపత్రం కనిపించడంతో అతడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా 9 రోజుల కస్టడీ విధించింది. నీట్ యూజీ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో మే 3న జరిగిన ఎగ్జామ్‌ను చీూా రద్దు చేసింది. ఈ క్రమంలోనే నీట్ యూజీ రీ ఎగ్జామ్‌ను జూన్ 21న నిర్వహిస్తామని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. వచ్చే ఏడాది నుంచి ఈ వైద్య ప్రవేశ పరీక్ష కంప్యూటర్ ఆధారిత విధానంలో జరుగుతుందని చెప్పారు. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు.

# కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం



కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరింది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో కేరళ 13వ సీఎంగా వీడీ సతీశన్? సోమవారం ప్రమాణం స్వీకారం చేశారు. ఆయనతో గవర్నర్ ఆర్లేకర్ ప్రమాణం చేయించారు. అయితే సతీశన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా వచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ హాజరయ్యారు.

**20 మంది మంత్రులు ప్రమాణం**

సతీశన్‌తో పాటు 20 మంది ఎమ్మెల్యేలను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ మంత్రులుగా ప్రమాణం చేయించారు. వారిలో 14 మంది తొలిసారిగా మంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం యూడీఎఫ్ కూటమి పార్టీలతో చర్చల అనంతరం 20 మందికి మంత్రి పదవులను ఖరారు చేశారు. కాంగ్రెస్ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితాల, కే మురలీధరన్, ఎపీ అనిల్ కుమార్, సన్నీ జోసెఫ్‌తో పాటు ఐయూఎంఎల్‌కు చెందిన పీకే కున్హల్ కుట్టి, ఎన్ శంషుద్దీన్, కట్టఎం షాజీ, పీకట్ట బషీర్, వీఇ అబ్దుల్ గఫూర్ ఉన్నారు. టీ రాధాకృష్ణన్ స్పీకర్‌గా, షనిమోల్ ఉస్మాన్ (మహిళ) డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించనున్నారు.

**11 రోజుల తర్వాత సీఎంగా సతీశన్ పేరు**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత కేరళ ముఖ్యమంత్రి ఎవరనే దానిపై ఉత్కంఠ నడిచింది. కేసీ వేణుగోపాల్, సతీశన్ మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది. దాదాపు 10 రోజులు పాటు మల్లగుల్లాలు, చర్చలు జరిగాయి. మే 14న కాంగ్రెస్ అధిష్ఠానం కేరళ ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ పేరును అధికారికంగా ప్రకటించింది. మే 7న తిరువనంతపురంలో జరిగిన కాంగ్రెస్ శాసనసభ పక్ష సమావేశంలో రాష్ట్రంలో సీఎల్పీకి కొత్త నాయకుడిని నియమించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పూర్తి అధికారం ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. దీనికి అనుగుణంగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలతో సహా అనేక ఇతర నాయకులతో సమావేశమైన ఏఐసీసీ పరిశీలకులతో కాంగ్రెస్ అధ్యక్షుడు, సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ విస్తృత చర్చలు జరిపారు. ఈ చర్చలన్నింటి ఆధారంగా వీడీ సతీశన్‌ను సీఎల్పీ నాయకుడిగా నియమించాలని నిర్ణయించారు.

**న్యాయవాది టు సీఎం**

కొచ్చి సమీప నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది. పదేళ్లు కేరళ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగం కేఎస్‌యూతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. 2001 నుంచి పరావుర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఐదేళ్లుగా కేరళ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. ప్రతిపక్ష నేతగా పినరయి విజయన్ ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేశారు. కేరళ ముఖ్యమంత్రి పదవికి ముగ్గురు సీనియర్ నేతలు తీవ్రంగా పోటీ పడినప్పటికీ చివరకు సతీశన్ వైపే కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గుచూపింది. పదేళ్లుగా కేరళలో అధికారానికి దూరమైన పార్టీని విస్తృత ప్రజాబాహుళ్యం మద్దతుతో గెలిపించడంలో సతీశన్ కీలక పాత్ర పోషించారు. విపక్షనేతగా సమర్థంగా పనిచేయడంతో పాటు వామపక్షాల ఆధిపత్యానికి గండికొట్టారు. ఇటీవల జరిగిన కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి 140 స్థానాలకు గాను 102 స్థానాల్లో అఖండ విజయం సాధించి, మూడింట రెండు వంతుల మెజారిటీని సొంతం చేసుకుంది. ఇందులో కాంగ్రెస్ 63 స్థానాలు గెలుచుకోగా, మిత్రపక్షాలైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఐయూఎంఎల్ 22, కేరళ కాంగ్రెస్ 8, ఆర్ఎస్‌పీ 3 స్థానాల్లో విజయం సాధించాయి.

## బుల్లెట్ స్పీడ్‌తో బుల్లెట్ మోటార్ సైకిల్ ప్రాజెక్టు

**(అంకుశం, అమరావతి, మే 18):**

బుల్లెట్ వేగంతో రాష్ట్రంలో బుల్లెట్ మోటార్ సైకిల్ ప్రాజెక్టు ఏర్పాటు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి సమీపంలో ఏర్పాటు చేయనున్న రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రాజెక్టును 18 నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభించాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహకారాన్ని అందిస్తుందని సీఎం వెల్లడించారు. రాయల్ ఎన్ ఫీల్డ్ సంస్థ సీఈఓ గోవింద రాజన్ సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. బుల్లెట్ మోటార్ సైకిల్ తయారీ యూనిట్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రోత్సాహకాలను కల్పించటంపై ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి జిల్లా సత్యవేడు మండలం రాళ్లకుప్పం, వానల్లూరు గ్రామాల వద్ద రూ.2500 కోట్ల పెట్టుబడితో బుల్లెట్ తయారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అత్యాధునిక తయారీ యూనిట్‌తో పాటు టెస్టింగ్ ట్రాక్, పరిశోధనా కేంద్రం, వెండార్ పార్క్ ఎకోసిస్టమ్ కూడా నిర్మిస్తామని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 9 లక్షల మోటార్ సైకిళ్లు ఉత్పత్తి చేయనున్నట్టు రాయల్ ఎన్ ఫీల్డ్ సీఈఓ గోవిందరాజన్ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 15 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. త్వరలో ఫ్లైయింగ్ ఫ్లీ సీ6 పేరిట ఎలక్ట్రిక్ వేరియంట్ మోడల్‌ను కూడా తీసుకురానున్నట్టు ఆ సంస్థ ప్రతినిధులు సీఎంకు తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం ఆంధ్రప్రదేశ్ లో రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పాదనకు సంబంధించి చేపట్టిన వివిధ ప్రాజెక్టులపై రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ ప్రతినిధులకు వివరించారు. సౌర, పవన విద్యుత్ తో పాటు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్స్ ప్రాజెక్టుల గురించి వారికి తెలియచేశారు. అనంతరం రాయల్ ఎన్ ఫీల్డ్ ప్రతినిధులు సీఎంకు బుల్లెట్ 350 మినియేచర్ మోడల్‌ను ముఖ్యమంత్రికి అందించారు.

# చైనాలో భూకంపం..



చైనాలోని గ్వాంగ్జీలో భూకంపం సంభవించింది. ఆ భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.2 గా నమోదైంది. ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. లియుజౌ నగరంలో 7,000 మందికిపైగా నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. భూకంప ప్రభావిత నైరుతి ప్రాంతంలో గాలింపు, సహాయక చర్యలు ముగిశాయి. భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం కలుగుతోందని అధికారులు ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులను ఉటంకిస్తూ ప్రభుత్వ మీడియా జిన్హువా తెలిపిన వివరాల ప్రకారం.. శిథిలాల కింద చిక్కుకున్న 91 ఏళ్ళ వృద్ధుడిని అధికారులు కాపాడారు. ఈ భూకంపం కారణంగా మరణించిన ఇద్దరిలో 63 ఏళ్ళ పురుషుడు, 53 ఏళ్ళ మహిళ ఉన్నారు. వీరు దంపతులని అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది. గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని జిన్హువా వెల్లడించింది. భూకంపం కారణంగా సోమవారం తెల్లవారుజామున లియుజైలో పదమూడంతస్తుల భవనాలు కూలిపోయాయి. కొండచరియలు విరిగిపడటంతో పలు ప్రాంతాలకు వెళ్ళే దారులు మూసుకుపోయాయి. ఎత్తైన భవనాల నుంచి ప్రజలు భయంతో బయటకు పరుగు తీశారు. వందల ఇళ్ళు కూలిపోయాయి.

## ఇంధనం మంటలు.. రోడ్డెక్కిన వైసీపీ శ్రేణులు



-మొదటిపేజీ తరువాయి

సరుకుల ధరలు కూడా విపరీతంగా పెంచి రైతులు, వాహనదారులు, సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాజా పెంపుతో లీటర్ పెట్రోల్ ధర రూ.113.62, డీజిల్ ధర రూ.101.24కి చేరిందని, దేశంలోనే అత్యధిక ఇంధన ధరలు ఏపీలో ఉండటం కూటమి ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. గత వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ, అభివద్ధి పథకాలను రద్దు చేయడమే కాకుండా ఇప్పుడు "దంచుడే దంచుడు" విధానంతో ప్రజలపై భారాలు మోపుతున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై ఇప్పుడు చంద్రబాబు, నారా లోకేష్ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని, ప్రజలంతా ఈ మోసాలను గమనించి రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

## సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి

చేపట్టేలా చూడాలి. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్సులో 25 ఇరిగేషన్ ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్ ను సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ క్రమంలో గతంలో ప్రకటించిన ప్రాజెక్టులు కాకుండా...ప్రాధాన్యత కలిగిన మరో 11 ప్రాజెక్టుల పనులు కూడా చేపట్టాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. ఆ మేరకు ఆ 11 ప్రాజెక్టులను ఇరిగేషన్ క్యాలెండరులో చేర్చాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, సివిల్ వర్క్స్ వంటి వాటికి ఎలాంటి నిధుల కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ అధికారులను సూచించారు. గతంలో ప్రకటించిన 25...సమీక్షలో ప్రకటించిన 11 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా తీసుకుని ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్ కు అనుగుణంగా పనులు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు.. వివిధ ప్రాజెక్టుల పురోగతిని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. హంద్రినీవా ఫేజ్ 1 లో భాగంగా కాలువల వెడల్పు 92 శాతం పూర్తి అయ్యిందని అధికారులు చెప్పారు. ఫేజ్ 2 కుప్పం-- పుంగనూరు కాలువల లైనింగ్ 85 శాతం పనులు పూర్తయ్యాయని వివరించారు. 2014--19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం లిఫ్ట్ స్కీంలకు అవసరమైన కేటాయింపులు జరిపేదని...అలాగే మరమ్మత్తులకు తగినన్ని నిధులు వెచ్చించే వాళ్లని అధికారులు తెలిపారు. అయితే 2019--24 మధ్య కాలంలో లిఫ్ట్ స్కీంలకు ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు జరపలేదని అధికారులు సీఎంకు వివరించారు. దీని వల్ల సుమారు 362 లిఫ్ట్ స్కీంలు నిర్వీర్యం అయ్యాయని అధికారులు వెల్లడించారు. సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరులు, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హజరయ్యారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటాం!

-మొదటిపేజీ తరువాయి

జేడీలు, జిల్లా వ్యవసాయ అధికారులతో మంత్రి వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువులు, పంటల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. యూరియా సరఫరా విషయంలో ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లాల వారీగా నిల్వలపై పకడ్బందీగా పర్యవేక్షణ ఉండాలని, అధికారుల వద్ద ఉన్న లెక్కలకు వాస్తవ నిల్వలకు పొంతన ఉండేలా చూడాలని ఆయన హెచ్చరించారు. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్లపై తక్షణ చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతులకు యూరియా సరఫరాను మరింత పారదర్శకంగా చేసేందుకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నానో యూరియా, మిశ్రమ పంటలు, అంతర పంటల సాగును విస్తతంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వేటకు విరామం.. గంగపుత్రులకు సర్కారు సాయం

-మొదటిపేజీ తరువాయి

చేయనున్నారు. ప్రతీ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు... 61 రోజుల పాటు సముద్రంలో చేపలు పిల్లలు పెట్టే సమయంలో వేటకు విరామం ఉంటుంది. ఈ సమయంలో మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రతీ కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్డీఏ కూటమి హామీ ఇచ్చింది. హామీ ఇచ్చినట్టుగానే గతేడాది 1,21,433 కుటుంబాలకు రూ.243 కోట్లు సాయం అందించగా... ఈ ఏడాది 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ.262 కోట్ల ఆర్థిక సాయాన్ని ఇస్తోంది. ఈ ఏడాది లబ్ధిదారు కుటుంబాల సంఖ్య కూడా పెరిగింది. రెండేళ్లలోనే మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ సమయంలో రూ.505 కోట్లను సాయంగా అందించింది. గత ప్రభుత్వం మత్స్యకారులకు కేవలం రూ.10 వేల సాయాన్ని మాత్రమే అందించింది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో కూడుకున్నప్పటికీ బలహీన వర్గాల సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ సాయాన్ని రూ.20,000 పెంచుతూ ప్రజా ప్రభుత్వం బాసటగా నిలిచింది. వరుసగా రెండో ఏడాది ఇవ్వడంతో పాటు లబ్ధిదారుల సంఖ్యను పెంచి నిధులు విడుదల చేయడం ద్వారా మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోంది.

## 3 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు డిసెంబర్ నాటికి పూర్తి -- మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

పోర్టులు, ఫిషింగ్ హర్బర్ ల నిర్మాణంలో ఏదైనా సమస్యలుంటే తమ దష్టికి తీసుకొస్తే, పరిష్కరిస్తాం. మూలపేట పోర్టుకు సంబంధించి ప్రధానంగా ఉప్పు భూములు సమస్య, రోడ్డు, రైల్వే, ఆర్ --ఆర్ వంటి మౌలిక సదుపాయాల కల్పన సమస్యలు పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టుకు సంబంధించి బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్ పనులు మరింత వేగవంతం చేయాలని అధికారులు మంత్రి ఆదేశం. మచిలీపట్నం పోర్టుకు రైల్వే అనుసంధానం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనను వేగవంతం చేయాలని మంత్రి సూచన. కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రీన్ ఫీల్డ్ పోర్టులను చేపట్టిన క్రమంలో వాటిని సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు సహకరించాలని కోరిన మంత్రి. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టులో డ్రెడ్జింగ్, పునరావాసం వంటి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

## సామాన్యుల జోబులు . చిల్లులు పడేలా అమాంతం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను తక్షణమె తగ్గించా లనివైకాపా సమన్వయ కర్త ఈరలక్కప్ప డిమాండ్





**అంకుశం న్యూస్. మే.18. మడకశిర:** చేశారు.పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిర్వహిస్తూ పార్టీ శ్రేణులతో కూడి పెద్ద ఎత్తున కూడి నిరసన కార్య క్రమం చేపట్టారు. తొలుత అమరాపురం బస్టాండ్ లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి స్వతహాగా ఈరలక్కప్ప కాడెద్ల బండిని కోరుకుంటూ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్దనేతలు, కార్య కర్తలతో కూడి ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రభుత్వం సామాన్యుడీ నడ్డి విడిచే కార్యక్రమం చేస్తోందని ధ్వజమెత్తారు.గతంలో వైకాపాలనలోనాడు బాదుడే బాదుడు అంటూ రోడ్లెక్కిన టిడిపి నాయకులుఇప్పుడు అధికారంలో ఉండగా ప్రజలపై ఇంత పెద్ద మొత్తంలో భారం మోపడంఎంతవరకు సంబంధం అని పండిప డ్డారు. ఇంధన ధరల ప్రభావం పరోక్షంగా రవాణా రంగంపై పడి నిత్యావస రాల ధరలు ఆకర్షణ అంటే ప్రమాదంఉందన్నారు.కావున పెంచిన ధరలను వెంటనే తగ్గించా ల ని డిమాండ్ చేశారు.అనంతరం వినతు లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవో కార్యాలయంలో ని సిబ్బందికి అందజేశారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి,అర్హత రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి నాగభూషణ రెడ్డి,రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి అన్సర్ ఖాన్,రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి రంగనాథ్, లక్ష్మీనారాయణ నరసింహ మండల అధ్యక్షులు ఓంకుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం..

**– ధర్మవరం నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి.**

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 18:** రాష్ట్రంలో పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ ధర్మవరంలో వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీను నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలను హోరెత్తించారు. అనంతరం సత్యనారాయణ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేనివిధంగా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచడం దారుణం అన్నారు. ఎన్నికలకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే పెట్రోలు,డీజిల్ ధరలను తగ్గిస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినప్పటికీ,అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించారని వారు మండిపడ్డారు, దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అధిక ధరలకు పెట్రోలు,




డీజిల్ విక్రయించడం జరుగుతోంది అని,ఇప్పుడు తగ్గించడం బదులు మరింతగా పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం ద్వారా సామాన్య ప్రజలపై భారీ భారం మోపడంతో పాటు, రైతాంగం రవాణా రంగంపై తీవ్ర ప్రభావం పడుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం నియోజవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డివెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో పెట్రోలు, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ స్థానిక కేతిరెడ్డి గారి కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లి నిరసన కార్యక్రమం నిర్వహించామని, తదుపరి ఆర్డీఓ కు వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలోవై ఎస్ ఆర్ అధికార జిల్లా ప్రతినిధి గుర్రం శ్రీ నివాస రెడ్డి,కె.బాల్ రెడ్డి, వెనుజురి నాగరాజు,చెలిమి రామయ్య చిగిచెర్ల ప్రభాకర్ రెడ్డి,పట్టణంలోని మాజీ కౌన్సిలర్లు కత్తె పెద్దన్న, దేవరకొండ రమేష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లు,మాసపల్లి సాయి కుమార్ వేముల జయరాం రెడ్డి చందమూరి నారాయణ రెడ్డి , నియోజకవర్గం నాయకులు, అన్ని అనుబంధ విభాగలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**పెనుకొండ నియోజకవర్గం అంకుశం న్యూస్ రిపోర్టర్ :**చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సోమందేపల్లి చేనేత మండల కార్యదర్శి జింక నాగరాజు, ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మారుతికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత ముడి సరుకులు అయిన వార్పు, జరీ, రేషం, తదితర ముడిసరకులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని చేనేత చీరలు కొనుగోలు లేకపోవడంతో గిట్టుబాటు ధర కలగడం లేదని దీంతో చేనేత వ్యవస్థ రోజురోజుకీ సంక్షోభంలో కూరుకు పోతుందని కూటమి ప్రభుత్వం చేనేతలకు అమలు చేస్తానన్న హామీలైన ప్రతి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం 25వేల రూపాయలు, 50 సంవత్సరాలు నిండిన నేత కార్మికులకు వృద్ధాప పింఛన్, ఇల్లు లేని పేద చేనేతలకు ఇంటి స్థలంలో పాటు షెడ్డు



నిర్మించాలని, ఇంటి స్థలం ఉన్నవారికి 6 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందించాలని, అద్దె ఇళ్లలో మగ్గం నేస్తున్న చేనేత కార్మికులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలని, తదితర చేనేత డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల చేనేత మండల అధ్యక్షుడు. ఎస్ బాబు, వ్యవసాయ కానక సంఘ జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి హనుమయ్య. చేనేత మండల నాయకుడు. బెస్త కిష్టప్ప. భవన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రవి. వి నాగభూషణనాయకుడు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా వెంకటేశులు. మాజీ వార్డ్ నెంబర్ వెంకటేశులు చేనేత కార్మికుడు ఈడిగ లక్ష్మీనారాయణ. గీత కార్మికులు ఈ రామకృష్ణప్ప చేనేత మండల నాయకులు కుమ్మరి కిష్టప్ప. సంజీవప్ప చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించాలి

**– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 18 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.

జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 534 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఓ ఆనంద్ కలెక్టర్ మాట్లాడుతూప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా నాణ్యతగా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. ప్రతిరోజు కొంత సమయం కేటాయించి





అర్జీలను పరిష్కరించాలన్నారు. గడువులోపు అర్జీలను పరిష్కరించడం అత్యంత ముఖ్యమని, గడువు తీరిన అర్జీలు పెండింగ్ ఉంచకుండా చూసుకోవాలన్నారు. పెండింగ్ ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు అన్ని శాఖల నుంచి ఈరిసిప్ట్ మాత్రమే పంపించాలని, మూడు రోజులు దాటి తపాలా ఉండానికి వీలు లేదన్నారు. అన్ని శాఖల నుంచి 100 శాతం ఈరిసిప్ట్ లో ఫైల్స్ వెళ్లేలా చూడాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా డిజిటల్ కీని వాడాలని, డిజిటల్ కీని ఇతరులు ఉపయోగించుకోకుండా చూడాలన్నారు. ఆయా శాఖల పరిధిలో అవసరమైతే డిజిటల్ కీ వాడకంపై ఎన్ఐసి నుంచి శిక్షణ ఇవ్వాలన్నారు.

– ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, పీఆర్ ఎస్ఈ సుబ్బరాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, హౌసింగ్ పిడి శైలజ, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిఈఓ ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజునాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, డిసిఓ అరుణకుమారి, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు యుగేశ్వరిదేవి, వసంతలత, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో ఘనంగా క్రీడా వేసవి శిక్షణ శిబిరాలు --

**విజేతలకు జిల్లా కలెక్టర్ అభినందనలు**



**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 18:**శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి పట్టణంలోని కలెక్టరేట్లోసోమవారం జిల్లా కలెక్టరేట్ లో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అనుమతితో శ్రీ సత్యసాయి జిల్లాలో 50 సమ్మర్ క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. క్రీడా యాప్‌లో నమోదైన 1,692 మంది విద్యార్థులు (బాలురు, బాలికలు) ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ శిబిరాల్లో ఉత్సాహంగా శిక్షణ పొందుతున్నారు. శిబిరాలు నిర్వహిస్తున్న, కోచెస్, పీడీలు, పీఈటీలు మరియు సీనియర్ ఆటగాళ్లకు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ గారి చేతుల మీదుగా క్రీడా పరికరాలను అందజేశారు. అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జరిగిన శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శ్రీ సత్యసాయి జిల్లా అండర్ –15 బాలికల జట్టు విజేతగా నిలిచింది. విజేతలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, ఆర్డీఓ కుమారి సువర్ణ, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కిషోర్ పాల్గొన్నారు.

## శ్రీరామ్ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల షాపు తనఖీ

**5లక్షల 20 వేలు రూపాయల కాంప్లెక్స్ ఎరువుల అమ్మకాలు నిలుపుదల**

**మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య**



**అంకుశం మే 18 ఉరవకొండ :** విడపనకల్లు మండల పరిధిలోని హవలిగి గ్రామంలో శ్రీరామ్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువులు షాపును సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులు స్టాక్ నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. 15 టన్నులు కాంప్లెక్స్ ఎరువులు అనుమతులేని గోడౌన్ నందు నిల్వచేసిన కారణంగా దాదాపు ఐదు లక్షల 20వేల రూపాయల కాంప్లెక్స్ ఎరువులు అమ్మకాలు నిలుపుదల చేసినట్లు తెలిపారు.సంబంధిత డీలరు వెంటనే వెయ్యి రూపాయలు ఆన్లైన్ చలానా చెల్లించి గోడౌను డోర్ నెంబర్ ను ఎరువులు లైసెన్స్ నందు నమోదు చేసుకోవాలని హెచ్చరించారు. మండలంలోని డీలర్ లందరూ వేసవికాలం నందు ఎరువులు వినియోగము తక్కువగా ఉంటుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రైతులకు విక్రయించే ముందు పంట వేశారా లేదా అన్నది వెరిఫై చేసుకొని ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అమ్మాలని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**రాప్తాడు అంకుశం న్యూస్ మే 18:** భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. సోమవారం రాప్తాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి. విజయలక్ష్మి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాతల ఆధ్వర్యంలో డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా కార్మిక కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వివాహ కానుక కింద రూ. 20,000 (6 నెలల సభ్యత్వం, 32 రోజుల లోపు దరఖాస్తు), ప్రసూతి సహాయం కింద రూ. 20,000 (6 నెలల సభ్యత్వం, 32 రోజుల లోపు దరఖాస్తు), సహజ మరణ సహాయం కింద రూ. 60,000 (1 సంవత్సరం సభ్యత్వం, 32 నుండి 77 రోజుల లోపు దరఖాస్తు), మరియు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 20,000 (1 సంవత్సరం సభ్యత్వం) అందజేస్తున్నట్లు వెల్లడించారు.

?అర్హులైన కార్మికులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ ప్రతులు, సంబంధిత ధృవపత్రాలతో ఆంధ్రప్రదేశ్ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, డిజిటల్ అసిస్టెంట్లు గ్రామాల్లో వీటికి విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ అచ్యుతానంద బాబు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**– యుఎస్ఎఫ్ఐ,పిఎస్ యు,విద్యార్థి సంఘాల డిమాండ్**



**అంకుశం మే 18 ఉరవకొండ :**ఉరవకొండ పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న అన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా, ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల విద్యా శాఖ అధికారి ఈశ్వరప్పకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భీమేష్,పిఎసియూ జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి 2025 - 2026 విద్యా సంవత్సరాం పూర్తికాకముందే 2026-2027 విద్యా సంవత్సరాంకు సంబందించిన అడ్మిషన్స్ ను ఊరు, ఊరు తిరుగుతూ పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, పోస్టర్స్‌తో ప్రచారాలు నిర్వహిస్తున్నారన్నారు.అంతే కాకుండా జేఈఈ మెయిన్స్ ఐఐటి లకు ప్రత్యేక కోచింగ్ అంటూ విద్యార్థిల తల్లితండ్రుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు.అందువల్ల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యలపైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా, ప్రోగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ విద్యార్థి సంఘాలుగా తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పి ఎస్ యు నియోజకవర్గం అధ్యక్షులు తులసినాద్, యు ఎస్ ఎఫ్ ఐ నాయకులు మంజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతులు మీదుగా లస్కర్లకు భీమా బాండ్స్ అందజేత

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే18:** లస్కర్ల సంక్షేమం కోసం గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ వినూత్నమైన రీతిలో సహాయం అందించడం అభినందించదగ్గ విషయమని అనపర్తి ఎమ్మెల్యే



నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం అనపర్తిలో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ సహకారంతో తూర్పు డెల్టా పరిధిలో పనిచేస్తున్న 100 మంది అవుట్ సోర్సింగ్ లస్కర్లకు ఇండియా పోస్ట్, ఆదిత్య బిర్లా ఇన్సూరెన్స్ రూపొందించిన రూ.10 లక్షల ప్రమాద భీమా బాండ్స్ అందజేయగా అందులో అనపర్తి నియోజకవర్గానికి సంబంధించి 15 మంది అవుట్ సోర్సింగ్ లస్కర్లు ఉన్నారు. సునీల్ కుమార్ లస్కర్ల తరపున సొంతంగా ప్రీమియం చెల్లించి భీమా చేయించడం జరిగిందని గతంలో కూడా లస్కర్లకు రెయిన్ కోట్స్, టార్చ్ లైట్లు అందించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తూర్పు డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, జనసేన నేత రావాడ నాగు,వెంకన్నబాబు, కూటమి నేతలు, డిసీ చైర్మన్లు పాల్గొన్నారు.

# అనపర్తి పరిధిలో కోట్లాది రూపాయల విలువైన మట్టి, గ్రావెల్ దోపిడీకి గురవుతుంది-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే18:** అనపర్తి నియోజకవర్గం లో కోట్లాది రూపాయల విలువైన మట్టి, గ్రావెల్ దోపిడీకి గురవుతుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రామచంద్రుని చెరువు ప్రాంతంలో ఇంకా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం అందడంతో స్వయంగా వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం మూడు అడుగుల కంటే ఎక్కువ లోతు తవ్వడానికి అనుమతి లేనప్పటికీ సగటున 10 నుండి 15 అడుగుల లోతుకు, మరికొన్నిచోట్ల 30 అడుగుల లోతు వరకు మట్టి తవ్వినట్లు అధికారులకు వివరించామని తెలిపారు. ప్రజల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతూ యధేచ్చగా తవ్వకాలు జరిపి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. గోరంత అనుమతి తీసుకుని కొండంత తవ్వేస్తున్నారని పీరా



రామచంద్రపురం లో కూడా ఇదే విధంగా గ్రావెల్ తగ్గడం జరిగిందని ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోతుందంటూ మాజీ ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రభుత్వం సొత్తు కాపాడటానికి అధికారులు ప్రయత్నించాలే తప్ప అధికారులు ఎవరికి తొత్తులుగా మారకూడదని,ప్రజా పక్షాన న్యాయంగా నిలబడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో అనపర్తి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జూన్ 05న అంకురార్పణతో కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభం

- జూన్ 6 నుండి 14 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు
- జూన్ 10న గరుడసేవ -- జూన్ 13న రథోత్సవం

**అంకుశం న్యూస్ తిరుపతి మే 18:** కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జూన్ 6 నుండి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. జూన్ 5వ తేదీ సాయంత్రం అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

**జూన్ 02న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

ఈ పవిత్ర ఉత్సవాలకు ముందుగా జూన్ 2వ తేదీ ఉదయం 7:30 నుండి 11:30 గంటల వరకు స్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేయనున్నారు. నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలను కలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేయనున్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నారు.

**వాహన సేవల వివరాలు**





బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 7:30 నుండి 9:30 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు వివిధ వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. జూన్ 6 -- ధ్వజారోహణం (ఉదయం 8:10 నుండి 8:45 వరకు కర్కాటక లగ్నం), రాత్రి పెద్దశేష వాహనం .జూన్ 7 -- ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి హంస వాహనం ,జూన్ 8 -- ఉదయం సింహ వాహనం, రాత్రి ముత్యపుపందిరి వాహనంజూన్ 9 -- ఉదయం కల్పవృక్ష వాహనం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం, జూన్ 10 -- ఉదయం మోహినీ అవతారం, రాత్రి మహాగరుడ వాహనంజూన్ 11 -- ఉదయం హనుమంత వాహనం, రాత్రి గజ వాహనంజూన్ 12 -- ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంజూన్ 13 -- ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, జూన్ 14 -- ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం, జూన్ 09న శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం. బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన జూన్ 9న స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. రూ.300/- చెల్లించి గృహస్తులు (ఇద్దరు) ఈ సేవలో పాల్గొనవచ్చు. పాల్గొనే గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక అప్పం ప్రసాదంగా అందజేయనున్నారు.

జూన్ 15న పుష్పయాగం అలాగే జూన్ 15వ తేదీ మధ్యాహ్నం 1:30 నుండి 4 గంటల వరకు పుష్పయాగం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించనున్నారు.

## పడింట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించిన అనపర్తి ఎమ్మెల్యే

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే18:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం తొర్రెడు GSN ఫంక్షన్ హాల్ లో పడింట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా ప్రశిక్షణ కార్యక్రమంలో రెండోవ రోజు





ప్రశిక్షణ తరగతులలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరరిస్తూ అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శభాష్ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ఈ-స్కూటర్ పై కలెక్టరేట్‌కు చేరుకున్న జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్.....

ఇంధన పొదుపులో భాగంగా సోమవారం పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి ఎలక్ట్రిక్ వాహనంలో కలెక్టరేట్ వచ్చి హాజరైన కలెక్టర్....

**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 18:** సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ సోమవారం పుట్టపర్తిలో కలెక్టర్ కార్యాలయానికి ఈ స్కూటర్పై చేరుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ అయింది దేశ ప్రధాని ముఖ్యమంత్రి పిలుపుమేరకు కలెక్టర్ ఈ స్కూటర్ పై రావడంతో అందరూ శభాష్ కలెక్టర్ అని ప్రశంసిస్తున్నారు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా కలెక్టర్ ఒక్కరే



కార్యాలయానికి చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ చర్యలు చేపట్టారు. డీజిల్, పెట్రోల్ వాడకాన్ని తగ్గించి, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలనే సందేశంతో ఆయన 'నో వెహికల్ డే' (చీశీ ఎవష్ట్రఱషశ్రీవ ఖుఎ) పాటించారు. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన క్యాంపు కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు స్వయంగా ఎలక్ట్రిక్ స్కూటర్ నడుపుకుంటూ వచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=వా) కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, భవిష్యత్తు తరాలకు ఇంధనాన్ని ఆదా చేయడానికి ప్రతి ఒక్కరూ వారంలో కనీసం ఒక్క రోజైనా వ్యక్తిగత వాహనాలను పక్కన పెట్టి, ఎలక్ట్రిక్ వాహనాలను లేదా ప్రజా రవాణాను వినియోగించాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ స్వయంగా ఈ-స్కూటర్‌పై రావడంపై కలెక్టరేట్ సిబ్బంది, ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అంకుశం న్యూస్, అనంతపురం, మే 18:** ఉమ్మడి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడైన రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డిని మూడు రోజుల క్రితం అధిష్టానం జోనల్ కో-ఆర్డినేటర్ గా నియమించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఇద్దరు నేతలు అర్బన్ నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి చర్చించారు. ఇటీవల జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేశారని.. కార్యక్రమం బాగా నిర్వహించారని శ్రీనివాసరెడ్డి అన్నారు. భవిష్యత్ లో కూడా అందరం ఐక్యంగా పని చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాలను కైవసం చేసుకుందామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కడప జిల్లాలో ఎంతో ప్రతికూలమైన పరిస్థితుల్లో కూడా రెడ్డప్ప శ్రీనివాసరెడ్డి బలంగా నిలబడ్డారన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అరాచకాలను ఎదుర్కొంటూ విజయం సాధించడం సాధారణ విషయం కాదన్నారు. జిల్లా పరిస్థితుల గురించి ఆయనకు పూర్తి అవగాహన ఉందని.. ఆయన నాయకత్వంలో పార్టీ సమర్థవంతంగా పని చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

## తాడుతో ఆటో లాగుతూ నిరసన వ్యక్తం చేసిన వైసిపి

- పెట్రోల్,డీజిల్ పెంపుపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే18:** అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ఎన్నికల ముందు కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజలను నమ్మించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తుందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోమవారం పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను నిరసిస్తూ అనపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి దేవి చౌక్ మీదుగా పాత ఊర్లోని తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి తాహసిల్దార్ అనిల్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.దీనికి ముందు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, వైసీపీ శ్రేణులు "ఆటో"కి తాడు కట్టి రోడ్డు పై లాగుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే పెట్రోల్,డీజిల్ రేట్లు అధికంగా ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఈ తరహా ప్రజా వ్యతిరేక చర్యలను అడ్డుకునేందుకు ప్రజల పక్షాన వైఎస్ఆర్సిపి పోరాడుతుందని మాజీ ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం సత్తి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు), పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి ఇంకా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

- : కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్ అనంతపురము, మే 18:** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు జిల్లా పర్యాటక కౌన్సిల్ చైర్మన్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పర్యాటక అభివృద్ధి కౌన్సిల్ సమావేశాన్ని జిల్లా పర్యాటక ప్రమోషన్ కౌన్సిల్ చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ ఆనంద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొనకొండ్ల వద్దనున్న జైనుల జంబుద్వీప చక్రం అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని, దీనిపై జైనులతో ఆర్కియాలజీ అధికారులు సమావేశం నిర్వహించాలన్నారు. నగరంలోని శిల్పారామంలో మాస్టర్ ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేయించాలని, అక్కడ అవసరమైన చేతివృత్తులు, ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేయాలన్నారు. కుందుర్పి కోటకు సంబంధించి మెట్ల నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనల కోసం సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని ఆదేశించారు. కొండమీద రాయుడు కొండ చుట్టూ గిరి ప్రదర్శన కోసం, నేషనల్ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని దేవాలయాల్లో, పర్యాటక ప్రాంతాల్లో అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో చరిత్రాత్మక ప్రదేశాలు, స్థలాలను గుర్తించడం జరగగా, ఆయా ప్రాంతాల్లో నగరపాలక సంస్థ అధికారులతో కలిసి చరిత్ర తెలిపే విధంగా నేమ్ బోర్డులను ఏర్పాటు చేయడం చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి పుష్కల అవకాశాలు ఉన్నాయని, దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

- ఈ సమావేశంలో జిల్లా పర్యాటక అధికారి ఓబులమ్మ, డ్వామా పిడి సలీం భాష, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత్ రావు, మెప్మా పిడి విశ్వజ్యోతి, డీఈవో ప్రసాద్ బాబు, డిపిఓ నాగరాజు నాయుడు, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఎస్ఈ రాజశేఖర్, ఈఈ షాకిర్, పర్యాటక శాఖ సిబ్బంది దీపక్, సాయి కిరణ్, కమిటీ సభ్యులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనపర్తి లో వై యస్ఆర్ సిపి విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో పాదచారులకు మజ్జిగ పంపిణీ

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే18:** అనపర్తి లో వై యస్ఆర్ సిపి విద్యార్థి యువజన విభాగం ఆధ్వర్యంలో అనపర్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని ఈరోజు పొలమూరు మాజీ ఉపసర్పంచ్ వై యస్ ఆర్ సిపి నాయకులు సత్తి సూరారెడ్డి బ్రదర్స్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సూరారెడ్డి మాట్లాడుతూ... వేసవి కాలంలో ప్రజలు దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్న విద్యార్థి యువజన విభాగం నాయకులు అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలమూరు ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి పార్టీ నాయకులు సత్తి అమ్మిరెడ్డి, దొరబాబు, కర్రి గంగాప్రసాద్ రెడ్డి, గుడాల వెంకట్రావు, శీలంరాజు,గుడాల మాచరరావు, సాయన వీర వెంకట నరసింహమూర్తి, నల్లమిల్లి దేవిరెడ్డి, నల్లమిల్లి అశోక్ రెడ్డి,పడాల వెంకటరెడ్డి పలువురు యువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

